## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.**03-08-2007** శుక్రవారం ఉదయం గం.**10.30**ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>విజయవాడ, తేది: **26-07-2007.**

సెక్రటరీ ఇన్‌ఛార్జి,<br>విజయవాడ నగరపాలక సంస్థ.

### ఎ జెం డా

**1/133-** ది.**19-06-2007** మంగళవారము ఉదయం గం.**10.30** ని॥లకు మరియు ది.**20-06-07** బుధవారం ఉదయం గం.**10.30**ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/134-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/135-**జిల్లా పరిషత్ స్కూళ్లలో పనిచేస్తున్న **32** మంది టీచర్లు మన కార్పొరేషన్‌కు బదిలీ కోరుచూ చేసిన దరఖాస్తులపై ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కోరిన ఆఫీసు సూచనను కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.**74**, తేది: **19-06-07** ద్వారా విద్యా కమిటీకి రిఫర్ చేసినారు.

విద్యా కమిటీ వారు తమ తీర్మానము నెం.**1/4**, తేది: **27-06-07** ద్వారా ప్రభుత్వమునకు పంపుటకు సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ తీర్మానించియున్నారు.

కావున పట్టికలో తెలుపబడిన **32** మంది టీచరుల బదిలీ దరఖాస్తులను ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని మరల కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (లిస్టు జత చేయడమైనది) (ఆర్.సి.ఇ3-**35968/03**).

**4/136-** పటమటలంక నేతాజీ వీధి ఓనర్స్ అసోసియేషన్ వారు ది.**23-01-2007** తేదీ గల అర్జీ నందు సిమెంటు రోడ్డుకు అగు ఖర్చులో **30** శాతము కంట్రిబ్యూషన్‌గా రూ.**2,96,700/-**లు చెల్లించుటకు సిద్ధముగా వున్నట్లుగానూ మరియు వారి వీధి పేరును అనగా నేతాజీ వీధిని బొబ్బా రంగారావు వీధిగా పేరు మార్పిడి చేయుటకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు నేతాజి వీధిని బొబ్బా రంగారావు వీధిగా పేరు మార్పిడి విషయముగా సంబంధిత **13**వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కోగంటి విమల కుమారి గారిని ది.**23-03-2007**వ తేదీ గల ఆఫీసు లేఖలో పై అర్జీ నకలు పంపుచూ అభిప్రాయము కోరగా అందులకు ది.**9-4-2007** తేదీ గల లేఖ నందు కార్పొరేటర్ గారు సదరు నేతాజి వీధిని బొబ్బా రంగారావు వీధిగా పేరు మార్పిడి చేయుటకు అభ్యంతరము ఏమియూ లేదని తెలిపియున్నారు.

కనుక పటమటలంకలో ప్రస్తుతము ''నేతాజీ వీధి''గా పిలువబడుచున్న వీధికి సదరు పేరుకు బదులుగా ''బొబ్బా రంగారావు వీధి'' గా పేరు మార్పిడి చేయు విషయమును కౌన్సిల్ వారికి తగు నిర్ణయము కొరకు ఉంచగా కౌన్సిల్ వారు ది.**27-4-07** నెం.**10**లో పటమటలంకలో నేతాజీ వీధిగానే పిలువబడుచున్న వీధికి నేతాజీ వీధిగానే కొనసాగించుటకు నిర్ణయిస్తూ ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు కౌన్సిల్ తీర్మానము అమలుపర్చుటకు నెం.**24/25**, ది.**25-06-07**న తీర్మానించిన విషయమును సమాచారము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.జి7-**23225/07**).

**5/137-** విజయవాడ నగరములోని వ్యాపారస్తులందరినీ నగరము వెలుపలికి తరలించాలని అధికారులు గైకొను నిర్ణయాలను తదుపరి కౌన్సిల్ ముందు ఉంచవలసినదిగానూ, కౌన్సిల్ అనుమతి లేకుండా అధికారులు ఏకపక్ష నిర్ణయాలు చేపట్టారని శ్రీ చిగురుపాటి బాబూరావు, **55**వ డి.కార్పొరేటర్ గారు కౌన్సిల్ నందు ప్రతిపాదించియున్నారు. అందుపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.**271**, ది.**29-08-06** నందు

ఆఫీసు వారి రిమార్కులు కోరుమా తీర్మానించియున్నారు.

పై కౌన్సిల్ తీర్మానము ననుసరించి నిత్యం ట్రాఫిక్‌నకు అంతరాయము కలిగిస్తున్న నగరములోని హోల్‌సేల్ వ్యాపారస్తులందరినీ విజయవాడకు వెలుపల వున్న గొల్లపూడి మార్కెట్ సముదాయమునకు తరలించుటకు ఉడా, కార్పొరేషన్, పోలీసులు మరియు కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంట్ వారు ప్రయత్నించగా సదరు వ్యాపారస్తులు క్రొత్తగా నిర్మించిన గొల్లపూడి మార్కెట్ సముదాయమునకు వెళ్లుటకు నిరాకరించి గౌ॥ హైకోర్టు వారిని ఆశ్రయించి రిట్ పిటీషన్ నెం.**9458, 9805, 10138, 10304, 10491, 10501, 10623, 10773, 10784, 0786, 10790, 10799** మరియు **10829/05** నందు దావా వేసియున్నారు. అందుపై గౌ॥ హైకోర్టు వారు విజయవాడ **1**వ టౌన్ నందు వ్యాపారాలు సాగించరాదని విజయవాడ వెలుపల గొల్లపూడి మార్కెట్ సముదాయమునకు తరలి వెళ్ళవలసినదిగా కామన్ ఆర్డర్ యిచ్చియున్నారు. దీనిపై మరల కొంత మంది వ్యాపారస్తులు కలిసి గౌ॥ హైకోర్టులో రిట్ అప్పీలు నెం.**1940/06** వేసియున్నారు. అందుపై గౌ॥ హై కోర్టు వారు రిట్ అప్పీలును కూడా కొట్టివేస్తూ విజయవాడ వెలుపల గొల్లపూడి మార్కెట్ సముదాయమునకు తరలి వెళ్ళవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున గౌ॥ హైకోర్టు వారి ఆదేశముల ప్రకారము నగరములోని హోల్‌సేల్ వ్యాపారస్తులందరినీ ఉడా, నగరపాలక సంస్థ, పోలీస్, కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంట్ల సహకారముతో విజయవాడ వెలుపల నిర్మించిన గొల్లపూడి మార్కెట్ సముదాయానికి తరలించే ప్రక్రియ జరుగుచున్నదని కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది. **(ఆర్.సి.జి1-సి. ఆర్.నెం.271/06).**

6/138- శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ డివిజన్ కార్పోరేటర్ గారు, నగరపాలక సంస్థ పరిధిలోనున్న వివిధ డివిజన్లలో ఆ ప్రాంత ప్రజల ఆర్థికస్థితి, వ్యత్యాసాలను బట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజి చార్జీలను నిర్ణయించి అమలు జరపాల్సిందిగా కౌన్సిల్‌ను కోరుతూ ప్రతిపాదించగా సదరు ప్రతిపాదనను కౌన్సిల్ వారు ఆఫీసు వారి రిమార్కులు కొరుతూ తీర్మానము చేసినారు.
(C.R.No.36 తేది 2-5-07).

అందుపై నగరపాలక సంస్థ నగరము యొక్క ప్రజా శ్రేయస్సు దృష్ట్యా, ప్రజల యొక్క ఆరోగ్యస్థితి మెరుగుపర్చి, ఉన్నత ప్రమాణములను పెంచుట కొరకు నగరమునందలి భూగర్భ మురుగునీటి పారుదల పథకమును JNNURM స్కీము ద్వారా చేపట్టుట జరిగినది. ఈ పథకము చాలా ఖర్చుతో కూడిన పథకము అయినప్పటికిని ఈ పథకము అమలు చేయుటవలన, నగరమునకు వచ్చు పెక్కు లాభముల దృష్ట్యా, ప్రాధాన్యతను ఇచ్చి అమలు చేయుట జరుగుచున్నది. ఈ పథకమునకు అగు ఖర్చును మనకు వచ్చు ఆదాయముతో పోల్చిన యెడల ఖర్చు అధికము, ఆదాయము చాలాతక్కువగా ఉండును. ఖర్చు, ఆదాయము మధ్య వున్న వ్యత్యాసమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ మరియు ప్రభుత్వము నుండి వచ్చు వివిధ గ్రాంట్లతో సర్దుబాటు చేయుచున్నది మరియు JNNURM పథకము ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పథకమునకు కార్పోరేషన్ వాటాను కూడ చెల్లించవలసియున్నది.

ఆర్థిక స్థితి వ్యత్యాసములను బట్టి వారి వారి గృహములనందు మరుగు దొడ్ల నిర్మాణ సంఖ్య జరుగును. ఆర్థికముగా వెనుకబడిన వారి గృహముల నందు ఒక్క మరుగుదొడ్డి మాత్రామే. కావున వారు ఒక్క మరుగుదొడ్డికే చార్జీలు చెల్లించెదరు. మన నగరము మరుగుదొడ్ల ఆధారముగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి చార్జీలను నిర్ణయించటము జరిగినది. కాబట్టి ఆర్థిక వ్యత్యాసములను ఈ విషయమునందు ప్రత్యేకముగా వర్గీకరించవలసిన అవసరము కలగలేదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ అమలు చేయుచున్న చార్జీల విధానము హేతుబద్ధమైనదేకాక సమంజసమైనది. కావున ఈ విషయమును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.(కౌన్సిల్ వారి ప్రతిపాదన నెం.36/2007)

7/139- శ్రీ Ch. బాబూరావు, 55వ డివిజన్ కార్పోరేటర్ గారు తీర్మానము నెం.52, తేది: 2-5-2007 నందు భూగర్భ డ్రైనేజి కనెక్షన్ల కొరకు వసూలు చేయు రోడ్డు రెస్టోరేషన్ చార్జీలను రూ.2500/- లకు పెంచుతూ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు (చీఫ్ ఇంజనీరు Rc.E9-18856/07 తేది: 1-3-2007)

ఉపసంహరించి గతంలో ఉన్న పాత రేట్ల ప్రకారం వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించగా సదరు ప్రతిపాదనను కౌన్సిలు వారు అమోదించియున్నారు.

అందుపై రోడ్ల రెస్టోరేషన్ చార్జీలను మన నగరపాలక సంస్థకు రోడ్డు రెస్టోరేషన్ చేయుటకు అగు ఖర్చును ప్రస్తుతం అమలులోవున్న షెడ్యూలు అఫ్ రేట్ల ద్వారా తయారు చేయబడును. ప్రస్తుతము అమలులో ఉన్న SSR అధారితముగా తయారు చేసిన అంచనాల విలువ రూపాయలు 2,500/- గా నిర్ధారించుట జరిగినది.

ప్రస్తుతం SS రేటు అధారితముగా తయారు చేయబడిన అంచనాల్పై టెండర్ మీద అధిక శాతము కాంట్రాక్టర్లు అడుగుచున్నారు మరియు ప్రస్తుతము రోడ్డు టెండరు విషయము నందు ఏ ఒక్కరు SS రేట్లు అధారితముగా చేసిన అంచనాలతో పనులు చేయుటకు ముందుకు రావడము లేదు. ఈ పనిని నగరపాలక సంస్థ చేయవలెనన్న షుమారు రూ.3000/-ల నుండి రూ.3500/-లు వరకు ఖర్చు అగును. ప్రస్తుతము వివిధ రకములైన కేబుల్స్ వేసినందుకు గాను నగరపాలక సంస్థ వివిధ సంస్థల నుండి ఇంతే పరిమాణము గల పనికి షుమారు రూ.4000/- వసూలు చేయుట జరుగుచున్నది. నగరపాలక సంస్థ భూగర్భ మురుగు నీటి పారుదల పథకమును కోట్ల ఖర్చుతో అమలు చేయుట జరుగుచున్నది. ఈ పథకము అమలు చేయుట వలన నగరపాలక సంస్థకు అర్థికముగా భారమే గాని దీనివలన నగరపాలక సంస్థకు వచ్చు అదాయము లేదు. అయినప్పటికిని నగరము యొక్క పర్యావరణ పారిశుధ్యము దృష్ట్యా ఈ రకమైన పథకము సామజిక బాధ్యత దృష్ట్యా అమలు చేయుట జరుగుచున్నది. ప్రస్తుతము నగరములోని గృహ యజమానులు రోడ్డు రెస్టోరేషన్ రూ.2500/- కట్టి నగరపాలక సంస్థకు సహకరించి అర్థికముగా చేయూతను ఇచ్చిన యెడల నగరపాలక సంస్థ మరిన్ని మౌళిక సదుపాయములు నగర ప్రజలకు అందించి మరింత మెరుగైన సేవలను అందించుటకు వీలగును.

ఇందు మూలముగా నగరపాలక సంస్థ అర్థిక, సామాజిక, లాభముల దృష్ట్యా నగరపాలక సంస్థ ప్రతిపాదించిన రోడ్డు రెస్టోరేషన్ చార్జీలను రూ.2500/- సమంజసమైనది. కావున ప్రస్తుతము అమలులో వున్న రూ.2500/- (చీఫ్ ఇంజనీర్ ఉత్తర్వులు Rc.E9-18856/07 తేది 1-3-07) కొనసాగించుటకు గాను ఆమోదము తెలుపుటకు ఈ విషయమును కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.E9-52/07)

**8/140-** విజయవాడ పట్టణ మున్సిపల్ లిమిట్స్‌ను (ఎక్స్‌టెన్షన్) పెంచుటలో భాగంగా అప్పటి మున్సిపల్ కౌన్సిల్ వారి తీర్మానములను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన వివిధ ఉత్తర్వుల మేరకు అప్పటి నగర శివార్లలోని పంచాయితీలు అయిన పటమట, గుణదల, భవానీపురము, పాయకాపురము, కుందావారి కండ్రిక మొదలగు గ్రామములను విజయవాడ నగరములో విలీనం చేయుట జరిగినది. చివరిసారిగా పాయకాపురం మరియు కుందావారి కండ్రికలలో కొంత భాగము ప్రభుత్వం వారి జి.ఓ.ఎం.ఎస్. నెం.**265** ఎం.ఏ., తేది: **19-5-89** ననుసరించి విజయవాడ మున్సిపల్ లిమిట్స్‌లో చేర్చుట జరిగినది.

ప్రస్తుతము నగర పరిధి సుమారు **58** చ.కి.మీ. కలిగి దాదాపు **10** లక్షల జనాభాతోను మరియు దాదాపు **4 - 5** లక్షలు సందర్శక జనాభాతోను ఉండుట వలన మరియు నగరములో విస్తరించియున్న వివిధ పర్వతాలు, దక్షిణ భాగంలో ఉన్న కృష్ణా నది, ఉత్తర భాగంలో ఉన్న బుడమేరు, మద్య నుండి ప్రవహించుచున్న **3** యిరిగేషన్ కాలువల కారణంగా నగర విస్తరణ అస్తవ్యస్థముగా మారి, ఉన్న రోడ్లన్నియూ చాలా యిరుకుగా పరిణమించి ప్రజా జీవనానికి చాలా ఆటంకముగా మారినవి. అంతేగాక నగరములో పార్కులు, గ్రీనరీ మొదలగునవి అభివృద్ధిపరచి పర్యావరణ పరిరక్షణ మరియు ఆహ్లాదకర వాతావరణం కల్గించటం చాలా కష్టసాధ్యమైనది. యిట్టి పరిస్థితులలో స్థలాభావము వలన మౌలిక సదుపాయముల కల్పన మరియు అల్పాదాయ వర్గాల వారికి మరియు మురికివాడల వారికి తగిన గృహ వసతి కల్పించటానికి వీలు లేకుండా పోయినది.

ప్రస్తుతము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారిచే అనేక పట్టణ మరియు పురపాలక అభివృద్ధి పథకాలు చేపట్టబడుచున్నవి. ఈ పథకాల ద్వారా పట్టణ పేదలకు గృహ సౌకర్యాలు మరియు మంచినీటి సరఫరా, రోడ్లు, కాలువలు మొదలగు మౌలిక సదుపాయాల కల్పన, విద్యా, వైద్యం వంటి సామాజిక అవసరాల

ఏర్పాటులకుగాను అనేక పథకాలు ప్రకటించబడుచున్నవి. యిటీవల కేంద్ర ప్రభుత్వం వారిచే JNNURM పథకం, VAMBAY పథకం, APURMS పథకాలు వగైరాల ద్వారా విజయవాడ నగరానికి లబ్దిచేకూరే విధంగా ప్రణాళికలు పంపుట జరిగినది. యిప్పటికే విజయవాడ నగరానికి ఆయా పథకాల క్రింద నిధులు మంజూరు చేయబడిన విషయము విధితమే. యిట్టి సంక్షేమ పథకాల ద్వారా నిధులు మంజూరుకుగాను జనాభా మరియు విస్తీర్ణములను ప్రాతిపదికగా తీసుకొని చేయబడిన వర్గీకరణే ప్రాతిపధిక. ఉదాహరణకు అధిక మొత్తంలో UGD లేదా హౌసింగ్ పథకాలు మంజూరు కావలసిన యెడల ఆయా పథకాలకు కావలసిన Sewerage Treatment ప్లాంటు, పంపింగ్ స్టేషన్‌లు వగైరాలు కట్టడానికి కావలసిన స్థలాన్ని చూపించవలసి యున్నది. అదే విధముగా పట్టణ, పేద ప్రజలకు నివాస గృహాల పథకానికి కూడా తగినంత స్థలం కావలసి యున్నది. కనుక విస్తీర్ణము జనాభా ప్రాతిపధికన జరిగే వర్గీకరణలో యితర నగరాలతో పోల్చినపుడు విజయవాడ నగరం వెనుకబడే ప్రమాదం ఉన్నది. అట్టి కారణంగా వివిధ పథకాలలో నిధులు రాబట్టడం దుర్లభం.

కనుక అట్టి పరిస్థితులలో నగర విస్తరణ చెందవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అందువలన శివారు గ్రామాలలో ఉన్న అనేక ఖాళీ స్థలాలు, లే-అవుట్ ఓపెన్ స్పేస్‌లు వగైరాలు నగరపాలక సంస్థకు జమపడి ఖాళీ స్థలాల కొరత తీరే వెసులుబాటు కలుగుతుంది. అంతేగాక శివారు గ్రామాలతో కలుపుకొని ప్రణాళికాబద్ద అభివృద్ధిని అమలుచేసే అవకాశం ఏర్పడుతుంది.

అందువలన ది.**24-11-06**న కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు వారి ప్రతిపాదనపై సదరు ప్రతిపాదనను తిరస్కరిస్తూ తీర్మానించిన తీర్మానము నెం.**350**ను పునః పరిశీలించవలసినదిగా కోరుచూ సదరు ప్రతిపాదనలో పేర్కొనబడిన పెనమలూరు మండలములోని నాలుగు గ్రామములు అనగా కానూరు, యనమలకుదురు, తాడిగడప, పోరంకి మరియు విజయవాడ రూరల్ మండలమునకు చెందిన గ్రామములు అనగా నిడమానూరు, దొనెటికూర్, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, పాతపాడు, ఫిర్యాది నైనవరం, అంబాపురం, జక్కంపూడి, గొల్లపూడి మరియు నున్నలో కొంత భాగము మొత్తము కలిపి సుమారు **98.03** చ.కి.మీ.లు విస్తీర్ణము విలీనము చేయుటకుగాను సమర్పించిన ఆఫీసు ప్రతిపాదనలను కౌన్సిల్ ఆమోదము కొరకు ఉంచడమైనది. **(ఆర్.సి.జి2-13856/81).**

**9/141 -** కార్యదర్శి మరియు కరస్పాండెంట్, ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూలు కమిటీ వారు తమ సొసైటీ **100** సం.ముల క్రితము కొంత మంది దాతల సహాయ సహకారములతో విజయవాడ పరిసర ప్రాంతాలలో విద్యా సదుపాయములు కల్పించుటకు ఏర్పాటు చేయబడినట్లు, సదరు ఆశయంతోనే కె.బి.ఎన్.కాలేజీ, కొత్తపేటలో ఏర్పాటు చేయబడినట్లు, **1**వ టౌన్ ఏరియాలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయుటకు ఎ.ఐ.సి.టి.ఇ., అనుమతి పొందినట్లు ఇంజనీరింగ్ కాలేజీ నిమిత్తము భవనము నిర్మించుటకు అనుమతి కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూలు కమిటీ ఇంజనీరింగ్ కాలేజీ భవనములు సర్వే నెం.**11/ఎ/1ఎ2,** కొత్తపేటలోని ఎ **5.05** సెంట్లు స్థలములో నిర్మించుటకు దరఖాస్తును, ప్లానులు సమర్పించియున్నారు. ఇందుపై తనిఖీ చేసి సదరు ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించుటకు సమర్పించిన ప్లానులు జి.ఓ.యం.యస్. నెం.**423,** ది.**31-7-98** మరియు నేషనల్ బిల్డింగ్ కోడ్ మరియు హెచ్.ఎం.సి. యాక్టులోని నిబంధనలకు విరుద్దముగా వున్నందున మరియు సదరు స్థలము కె.బి.యన్. కాలేజీ ఆట స్థలముగా వున్నందున త్రిప్పి పంపడమైనది.

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.**3184**/రెవెన్యూ, ది.**7-9-1918** ప్రకారము సదరు స్థలము ఆట స్థలముగా నిర్దేశించినందున స్థానిక ప్రభుత్వము లేక జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా సదరు స్థలములో ఎటువంటి భవన నిర్మాణము చేయరాదనే నిబంధనపై స్కూలు కమిటీ వారికి భూ బదలాయింపు (ఎలియనేట్) చేయడమైనది.

కావున జి.ఓ.యం.యస్.నెం.**3184** రెవెన్యూ ది.**7-9-1918**లో ఆట స్థలముగా నిర్దేశించిన సర్వే నెం.**11/ఎ1, ఎ2**లోని ఎ **5.05** సెంట్లు స్థలములో ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్సు కమిటీ వారు ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించుటకుగాను ఆట స్థలముగా నిర్దేశించిన స్థలములో నిబంధనల ప్రకారము ప్లానులు మంజూరు చేయుటకు కార్పొరేషన్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. **(ఆర్.సి.జి3-30399/07).**

10/142- శ్రీ ఎరుబోతు రమణారావు, 55వ డివిజన్ కార్పోరేటర్ తన లేఖలో రాజరాజేశ్వరిపేటలోని ''కేర్ అండ్ షేర్'' స్కూలుకు ప్రస్తుతం వున్న స్థలం విద్యార్థులు ఎక్కువ మంది వున్నందు వలన సరిపోవుట లేదని, అక్కడ వున్న ఖాళీ స్థలము అదనపు తరగతి గదులు నిర్వహించుట కొరకు కేటాయించవలసినదిగా కోరియున్నారు.

యిందుపై తెలియచేయునది ఏమనగా రాజరాజేశ్వరి పేటలోని కేర్ అండ్ షేర్ స్కూలు వారికి 2720 చ.గ.ల స్థలము యిప్పటికే కేటాయించడమైనది. ఆ స్థలము నందు స్కూలు యాజమాన్యం వారు నేల మరియు మొదటి అంతస్తుల స్కూలు భవనం నిర్మించియున్నారు. దీనికి అదనంగా స్కూలు యాజమాన్యం వారు సదరు స్కూలు ప్రక్కన వున్న మరొక ఖాళీ స్థలములో వాటర్ ట్యాంక్ నిర్మించుచున్న స్థలం పోను పడమర వైపు మిగిలిన 393 చ.మీ. అనగా 35'-0'' x 121'-0'' స్థలములో పాకలువేసి స్కూలు నిర్వహించుచున్నారు. సదరు స్థలములో పక్కా భవనము నిర్మించి అదనపు తరగతులు నిర్వహించుటకు కేటాయించవలసినదిగా కార్పోరేటర్ గారు కోరియున్నారు.

సదరు స్థలము ఎల్.పి. నెం.1/2001లోని లే-అవుట్ ఖాళీ స్థలము అయి వున్నది. జి.ఓ.ఎం.ఎస్. నెం.72, ది.20-02-02 ప్రకారం లే-అవుట్ ఖాళీ స్థలములు నిర్దేశించిన ఉపయోగమునకు తప్ప వేరే యితర ఉపయోగములకు కేటాయించుటకు వీలు పడదు. అయితే ''కేర్ అండ్ షేర్'' సంస్థ వారు సదరు స్కూలును సక్రమంగా నిర్వహించుచున్నందున మరియు సదరు ఏరియా ప్రజానీకానికి ఉపయోగకరంగా వున్నది. కావున రాజరాజేశ్వరిపేటలోని కేర్ అండ్ షేర్ స్కూలు వారికి అదనంగా ఎల్.పి. నెం.1/2001లోని 466 చ.గ.లు లే అవుట్ ఖాళీ స్థలము స్కూలు భవనం నిర్మించుటకు ప్రభుత్వ అనుమతికి లోబడి కేటాయించుటకు కార్పోరేషన్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-65054/06).

11/143- మన కార్పొరేషన్‌లో ప్రస్తుతం టీచరుల పోస్టులు వివిధ కేడర్‌లలో 57 పోస్టులు ఖాళీగా వున్నవి. ప్రభుత్వం వారు డి.యస్సీ. ద్వారా కార్పోరేషన్‌లకు టీచరుల పోస్టులు భర్తీ చేయుట లేదు.

జిల్లా పరిషత్ స్కూళ్ళలో పనిచేస్తున్న టీచరులు మన కార్పొరేషన్‌నకు బదిలీ కోరుతూ దరఖాస్తులు చేసుకొనియున్నారు. గతములో యీ తరహాలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వమునకు మన కార్పొరేషన్ వారి తీర్మానములతో సిఫార్సు చేయగా వారిలో ప్రభుత్వం వారు 50 మంది టీచరులను మన కార్పొరేషన్‌నకు ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు.

యీ క్రమములోనే మరలా మనకు అందిన 41 దరఖాస్తులను కూడా ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కార్పోరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది(ఆర్.సి.కె3-35968/03).

12/144- శ్రీమతి కె.అమ్మాజి, జిల్లా పరిషత్ హై స్కూలు, మొగులూరు, కృష్ణా జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీషు)గా పని చేస్తున్నారు.

వారు తమ భర్త విజయవాడ కృష్ణవేణి పాలిటెక్నిక్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్నారనియు, వృద్దురాలైన తమ తల్లి గారు విజయవాడలో వున్నందున తమను మన కార్పొరేషన్ స్కూలునకు బదిలీ కోరుచూ దరఖాస్తు చేసియున్నారు.

వారి దరఖాస్తును ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కార్పొరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-35968/2003).

13/145- శ్రీ గోగుల రమణారావు, 54వ డివిజన్ కార్పొరేటర్ తన ప్రతిపాదనలో 54వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో యిండ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకొన్న వారికి రిజిస్ట్రేషన్ చేసిన యెడల వారు బ్యాంకు లోను తీసుకొనుటకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగుపడుటకు అవకాశం ఉన్నందున త్వరగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించి వున్నారు.

దీనిపై కార్పొరేషన్ వారు తమ తీర్మానము నెం.24, తేది: 28-04-2007లో ప్రతిపాదన ఆమోదించి వున్నారు.

యిందుపై తెలియచేయునది, ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం అజిత్‌సింగ్ నగర్‌లోని కేటాయించిన ప్లాటుదారులకు మరియు కొనుగోలు చేసిన ప్లాటుదారులకు అన్ని డాక్యుమెంట్స్ సక్రమంగా వున్న వారికి రిజిస్ట్రేషన్ చేయు ప్రక్రియ జరుగుచున్నది. యిప్పటికి 90 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ పూర్తి కాబడినదని సదరు సమాచారమును కౌన్సిల్ వారి ముందుంచటమైనది. (ఆర్.సి.జి1-31904/07).

**14/146**-గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.**135**, ది.**14-06-07** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ **18.840%** నుండి **24.492%** వరకు పెంచుతూ, అరియర్స్ ది.**01-01-07** నుండి ది.**30-06-07** వరకు జూన్ నెల పింఛన్‌తోపాటు జులైలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.**135**, ది.**14-06-07** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛన్‌దార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి**11-16603/06**).

<u>శ్రీ బొడ్డు అప్పల నాయుడు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

15/147- 14,15,16,17వ డివిజనుల దగ్గరలో కర్మల భవనం లేనందున వారు దుర్గాపురం నందు కర్మ కార్యక్రమాలు నిర్వహిస్తునారు. కావున 14,15,16,17 డివిజనుల వారు ఇబ్బంది లేకుండా నాలుగు డివిజనులకు సంబంధించి బందరు కాలువ ప్రక్కన సాయిబాబా గుడి దగ్గరలో కర్మల భవనం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**16/148**-పశువుల హాస్పిటల్ నుండి హైవే లైన్ వరకు ఏర్పాటు చేసిన బ్రిడ్జి ఇప్పుడు ట్రాఫిక్ పెరిగిపోయి ఎక్కువ రద్దీగా ఉంటుంది. దాని వలన స్కూలుకు వెళ్ళు పిల్లలకు, పెద్దలకు కూడా ఇబ్బందిగా ఉండుటయే కాక చాలా యాక్సిడెంట్లు కూడా జరుగుచున్నాయి. కావున వీటిని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ తగ్గించడానికి మరియు అన్ని విధాల అనగా రాణిగారితోట, రామలింగేశ్వరావు నగర్, లబ్బీపేట వారు ప్రయాణించడానికి, కాలేజి వారికి మరియు అర్జెంట్‌గా వెళ్ళవలసిన అంబులెన్స్‌లకు కూడా ఈ బ్రిడ్జి సౌకర్యముగా ఉండటం లేదు. కావున వై.వి.రావు హాస్పిటల్ నుండి నేషనల్ హైవేకి వంతెన మరొకటి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

17/149- మన నగరపాలక సంస్థ కార్యాలయం పరిధిలో ఇంతకు ముందు ఉన్న విధముగా క్యాంటీన్ నిర్మించి, నగరపాలక సంస్థకు విచ్చేయు సందర్శకులకు, అధికారులకు, కార్పోరేటర్లకు అందరికి (టీ, టిఫిన్, భోజనము) క్యాంటీన్ అందుబాటులో ఉండేటట్లు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

18/150- మన విజయవాడ నగరంలో వర్షాకాలంలో ఒక అరగంట వర్షం పడితే చాలు చాలా వరకు వీధులు, రోడ్లు మురికి నీటితో జలమయమవుతాయి. దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుచున్నారు. అలాగే అనేక రకములైన అంటు వ్యాధులు ప్రబలుటకు కూడా అవకాశము ఉన్నది.

కావున, అధికారులు ఆ ప్రాంతములను గుర్తించి, ఆయా ప్రాంతాలలో JNNURM Schemeలో Storm Water Drains నిర్మించి రోడ్లు మురికి నీటితో జలమయం కాకుండా ఉండుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగాప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

19/151- నగరంలోని వివిధ కార్పొరేషన్ హాస్పిటల్ నందు కుక్క కాటుకు ఉపయోగించే "ర్యాబీస్ వ్యాక్సిన్" ను అందుబాటులో ఉంచేందుకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

20/152- నగరంలో వర్షా కాలములో విస్తారంగా కురుస్తున్న వర్షం జల్లులకు మురికివాడలు ప్రాంతములో నిరుపేద ప్రజలు ఆతిసార మలేరియా అనేక విష జ్వరాలకి గురిఆవుచున్నారు. కావున అంటు

వ్యాధులు ప్రభలి ప్రజల ప్రాణాలకు ప్రమాదం జరుగకుండా ముందస్తు జాగ్రత్తగా అంటు వ్యాధుల నివారణ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**21/153-58**వ డివిజన్‌లో ఉన్న నగరపాలక సంస్థ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు లేడీ డాక్టర్ లేకపోవడం వలన గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. **58, 59, 57, 56, 55** డివిజన్లకు సంబంధించిన మహిళలు మొత్తం ఈ హాస్పిటల్‌ను ఉపయోగించుకొనుచున్నారు. మరియు చుట్టూ 5 డివిజన్లలో కూడా మురికివాడలున్న ప్రాంతం. అతి నిరుపేద మహిళలు ఎక్కువగా నివసించే ప్రాంతం కావడం వలన గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ హాస్పిటల్స్ నందు ఎక్కువ ఫీజులు చెల్లించలేక నగరపాలక సంస్థ సామాజిక ఆరోగ్య కేంద్రంనకు వస్తున్నారు. కావున వెంటనే లేడీ డాక్టర్ నియమించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**22/154-58**వ డివిజన్ రాజీవ్ నగర్‌లో వున్న నగరపాలక సంస్థ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఆపరేషన్ థియేటర్ నందున్న జనరేటర్, ఫ్యాన్స్ రిపేర్లు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**23/155-58**వ డివిజన్ రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్కూలు నందు తరగతి గదులలో ఫ్లోరింగ్ చెడిపోయి విద్యార్థులు తీవ్ర అసౌకర్యమునకు గురిఅవుచున్నారు. కావున వెంటనే తరగతి గదులు ఫ్లోరింగ్ రిపేర్లుచేసి అవసరమైన టేబుల్స్, కుర్చీలు సప్లయి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

24/156- నగరములో కొన్నిచోట్ల జులై నెలలో కలుషితమైన మంచినీరు సరఫరా చేయడమైనది. అలా జరగకుండా తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ షేక్ కరిముల్లా, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

25/157-నగర కార్పొరేషన్ స్కూల్స్‌లో పేద, మధ్య తరగతి కుటుంబాల వారు సెలవు దినములు మరియు స్కూలు సమయము పూర్తి అయిన తరువాత శుభకార్యములు చేసుకొనుటకు గతములోవలె రూ.100/-లు ఫీజును కొనసాగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

26/158-నగరములో చిన్న పిల్లల మరణాలపై చర్చించి నివారణకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

27/159-సింగ్‌నగర్‌లోని బయోమెథనైజేషన్ ప్లాంట్ నుండి ఉత్పత్తి అవుచున్న విద్యుత్‌ను ప్రజల వినియోగార్థమై ఉండాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ బిహెచ్.ఎస్.వి.జానారెడ్డి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

28/160- సుమారు 2 లక్షల మంది నివశించు సింగ్‌నగర్ ప్రాంతంలో హిందూ సాంప్రదాయం ప్రకారం కర్మకాండలు నిర్వహించుకోవడానికి కర్మల షెడ్డు లేకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. ఇది వరకు కౌన్సిల్ సమావేశము నందు ఇదే విషయం ప్రతిపాదించగా ప్రతిపాదన ఆమోదించడం జరిగినది. కాని నేటి వరకు ఏ విధమైనటువంటి చర్యలు తీసుకొనలేదు. కావున తక్షణం చర్యలు తీసుకొని "కర్మల షెడ్డు" నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

29/161- 56వ డివిజన్ వాంబేకాలనీ నందు గల గడ్డి భూములను నగరపాలక సంస్థ డంపింగ్ యార్డుగా ఉపయోగించుచున్నారు. దీని వలన ఇక్కడ ప్రజలు తీవ్ర ఆనారోగ్యానికి గురి అవుచున్నారు. కావున ఈ యొక్క చెత్తను మట్టితో కప్పి స్థానికులకు దుర్వాసన నుండి రోగాల బారి నుండి రక్షించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారిప్రతిపాదన:-

30/162- గాంధీనగర్‌లో కార్పొరేషన్ వారి షాపింగ్ కాంప్లెక్సు మూసివేసివుంది. ఆ కాంప్లెక్సు అద్దెకు ఇచ్చినచో సంవత్సరానికి దాదాపు 6 లక్షలు ఆదాయం వచ్చును. వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీచిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారిప్రతిపాదనలు:-

31/163-బుడమేరు కరకట్టలపై నివసిస్తున్న ప్రజల ఇళ్ళ తొలగింపుకై నగరపాలక సంస్థ చేపడుతున్న చర్యలు పూర్తిగా నిలిపివేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

32/164-నగరములోని మురికివాడలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్య సంరక్షణకు, అంటు వ్యాధుల నివారణకు గతములో ఓ.డి.ఏ., పథకంలో అమలు జరిపిన విధంగా కమ్యూనిటీహెల్త్ వర్కర్లను నియమించవలసినదిగాను, ప్రతి మురికివాడలోను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాందించడమైనది.

33/165- చెత్త నుండి విద్యుత్తు ఉత్పత్తి చేసే శ్రీరామ్ ఎనర్జీ సంస్థ వలన చుట్టు ప్రక్కల నివాస ప్రజలకు పర్యావరణ పరంగా అనేక ఇబ్బందులు ఏర్పడుచున్నందున మరియు ఆ సంస్థ లీజు షరతులను పాటించనందున సంస్థ లీజును పునఃసమీక్షించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/166- భూగర్భ డ్రైనేజీ సదుపాయములేని ప్రాంతాలలో బిల్డింగ్ ప్లానులు మంజూరు సందర్భంగా భూగర్భ డ్రైనేజీ కనెక్షను డొనేషన్ తదితర యు.జి.డి. చార్జీలు వసూలు చేసే పద్ధతిని రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారిప్రతిపాదనలు:-

35/167- నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలుకు ఇరు వైపుల ఉన్న గ్యాలరీలలో సందర్శకులకు కుర్చీలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

36/168-నగరపాలక సంస్థకు చెందిన పాఠశాలల ఆవరణలలో ఫంక్షన్లు, సభలు, సమావేశాలు జరుపుకోవడానికి అద్దెను రూ.100/-ల నుండి రూ.1,000/-లకు పెంచారు. ఇది ప్రజలకు భారం. కావున పెంచిన రూ.1,000/-లు అద్దెను ఉపసంహరించి, పాత పద్ధతిలోనే రూ.100/-లు వసూలు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి,స44వ వార్డు మెంబరు గారిప్రతిపాదనలు:-

37/169-విద్యాధరపురలోని షాదిఖానాను విద్యార్థుల వసతి గృహంగా మార్చాలనే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కలెక్టర్ గారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

38/170-నగరపాలక సంస్థ పరిధిలోని కార్పోరేషన్ స్థలాలలో ఇళ్ళు నిర్మించి నిరుపేదలకు ఇవ్వాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

39/171- 44వ డివిజన్‌లో సత్యన్నారాయణపురం, లక్ష్మీనగర్‌లలోని 5 ప్రధాన రహదారులలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ వైరింగ్ చేయాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

40/172-ది.12-07-2007న జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకం అమలుపై జరిగిన సమీక్షా సమావేశములో విజయవాడ నగరములో నీటి మీటర్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అధికారులకు ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

41/173-విజయవాడ నగరంలో మంచినీటి సరఫరా పైపులైన్లు లీకేజీలు వెంటనే అరికట్టాలని, డ్రైనేజీల వద్ద వున్న వాటి వలన వాటర్ కలుషితం కాకుండా వెంటనే మార్పు చేసి బిగించాలని మంచినీరు కాలుష్యం నివారణకు యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

42/174- కీ.శే. షేక్ రాజాసాహెబ్ నగరపాలక సంస్థ మెటర్నిటీ హాస్పిటల్, విజయవాడ వన్ టౌన్ ప్రాంతంలోని సుమారు 8 డివిజన్లలో నివసిస్తున్న SC, ST, BC, ముస్లిం మైనార్టీ వర్గాల నిరుపేదలకు ఉపయోగకరంగా ఉన్నది. JNNURM పథకం ద్వారా ఈ హాస్పిటల్‌లో పూర్తి స్థాయి వైద్య సేవలు స్థానిక ప్రజలకు కల్పించుటకు, గర్భిణీ స్త్రీల సౌకర్యార్థం ఆపరేషన్ థియేటర్ కూడా ఏర్పాటు చేయడమైనది, కాని హాస్పిటల్ నందు డాక్టర్లని పూర్తి స్థాయిలో అన్ని వేళల యందు వైద్య సేవలు అందించుటకు నియమించకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ మెటర్నిటీ హాస్పిటల్ నందు అవసరమైన డాక్టర్లను వెంటనే నియమించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

43/175-విజయవాడ నగరములో చాలాచోట్ల అండర్ గ్రౌండు డ్రైయినేజి నిమిత్తం బి.టి. మరియు సి.సి.రోడ్లు త్రవ్వడం జరుగుతుంది. పైపులు తీసిన తరువాత గుంటలు పూడ్చేటప్పుడు మట్టిని రోడ్డుకంటే ఎత్తుగా ఉంచుచున్నారు. ఆ మట్టి వర్షాకాలములో వర్షానికి తడిచి మొత్తం బి.టి. మరియు సి.సి.రోడ్లు మట్టిగా తయ్యారై, నడిచేవారు మరియు ద్విచక్ర వాహనదారులు పడి దెబ్బలు తగిలిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నందున, అండర్ గ్రౌండ్ మరియు వాటర్ పైపులకు త్రవ్విన గుంటలు రోడ్డు కంటే 4 అంగుళాలు తక్కువచేసి మట్టితీసి వెంటనే 40 యం.యం.మెటల్ వేసి క్వారీ డస్ట్ వేసినట్లయితే రోడ్లు మట్టి కాకుండ ఉండేందుకు అవకాశం ఉన్నందున పై విధానాన్ని అవలంభించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

44/176-విజయవాడ నగరములో ఉన్న అన్ని మున్సిపల్ పాఠశాలలందు 1వ తరగతి నుంచి తెలుగు మరియు హిందీ మినహాయించి మిగతా సోషల్, సైన్సు (NS, PS) మ్యాథ్స్ సబ్జక్టులను ఇంగ్లీషులో బోధించే విధంగ చర్యలు తీసుకోవలెను. ప్రతి ప్రాంతంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలవారు 90 శాతం విద్యాలయాలు ఇంగ్లీషు మీడియంలోనే బోధించుట జరుగుచున్నందున మరియు పై చదువులకు ఇంగ్లీషు చదువులు అవసరమైనందున, ప్రతి సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్ ఆఫీసులో ఉత్తర, ప్రత్యుత్తరములు (All Letters) ఇంగ్లీషులోనే నడుస్తున్నందున మరియు మధ్య, దిగువ తరగతి ప్రజలు మాత్రమే ప్రభుత్వ

పాఠశాలలందు విద్యను అభ్యసించుచున్నందున వారి విద్యాభివృద్ధికి దోహదపడే అవకాశం ఉన్నందున, ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

45/177-19వ డివిజన్ మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలో ఉన్న కీ.శే. శ్రీమతి వేముల శ్యామలాదేవి కమ్యూనిటీ హాలు నందు మరుగుదొడ్డి మరియు వాటర్ కుళాయి లేకపోవడం వలన ఫంక్షన్లు జరుగు సందర్భంలో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కమ్యూనిటీహాలు చుట్టూ ఎక్కువగా ఎస్.సి., బి.సి., కులాలకు చెందిన నిరుపేద ప్రజలు నివసిస్తున్నారు. కావున కమ్యూనిటీ హాలు నిరుపేద ప్రజలకు ఉపయోగపడు విధంగా వెంటనే మరుగుదొడ్డి నిర్మించి, వాటర్ కుళాయి కనెక్షన్ కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

46/178- 2005-2006 సంవత్సరములో రాజీవ్ అభ్యుదయ యోజన పథకంనకు దరఖాస్తు చేసుకున్న 1010 మంది వెనుకబడిన తరగతుల చేతి వృత్తిదారులకు పరికరాలు, పనిముట్లు, బ్యాంకు గ్యారంటితో నిమిత్తం లేకుండా లబ్దిదారులకు వెంటనే పంపిణీ చెయ్యాలని మరియు ఇంకా దరఖాస్తు చేయని వార్కి డివిజన్లు వారీగా గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి గ్రామ సభలో లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరుతూ ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

47/179- భవన నిర్మాణ నిబంధనలను సడలించి నగర భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా మార్పు చేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

48/180- నగరపాలక సంస్థలోని వివిధ విభాగాలలో పని చేయుచున్న ఎన్.ఎమ్.ఆర్. కార్మికుల వేతనాలను 2007-2008 సంవత్సరానికి సంబంధించిన ఇరిగేషన్ మరియు సి.ఎ.డి. డిపార్ట్‌మెంటుచే ఆమోదించబడిన యస్.యస్.ఆర్. రేట్ల ప్రకారం సవరించి అమలు జరిపేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

49/181- నగరములోని వివిధ డివిజన్లలో ఎస్.ఎస్.ఆర్. రేట్లు కొత్తవి రావడంలో జాప్యం కావడంతో అభివృద్ధి కార్యక్రమాలన్ని నిలిచిపోయాయి. ఇప్పటికైనా వచ్చిన ఎస్.ఎస్.ఆర్. రేట్లను వర్తింపజేసి సవరించడం ద్వారా తక్షణం టెండర్లు పిలిచేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగానూ, ఇంకెంతమాత్రం ఆలస్యం చేయకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిందిగానూ ప్రతిపాదించడమైనది.

50/182- నగరంలోని వివిధ డివిజన్లలోని ఎస్.వి.ల్యాంప్‌లు, ఎం.వి.ల్యాంప్‌లు రిపేర్లు చేపట్టేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**51/183**-విజయవాడ నగరపాలక సంస్థలో **15** సం.ములు పైబడి పనిచేయుచున్న **206** మంది యన్.యం.ఆర్. ఉద్యోగస్తులందరికీ **2007-2008** సం.మునకు సంబంధించి ''బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్''వారిచే జారీ చేయబడిన ''కామన్ స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్'' ప్రకారము ''సవరించిన వేతనములు'' ది.**01-06-2007** నుండి అమలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ సామంతపూడి నరసరాజు, 46వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**52/184**-సత్యన్నారాయణపురం రైల్వే క్వార్టర్సు నందు గత అనేక సంవత్సరాలుగా జనరల్ పబ్లిక్ ఉపయోగిస్తున్న రహదార్లన్నీ గోడలు నిర్మించి మూసి వేయుచున్నారు. ఈ పరిస్థితి వల్ల స్థానిక ''లక్ష్మీ నగర్'', ''శ్రీనగర్'' ప్రాంతాలలో నివసిస్తున్న వేలాది మంది ప్రజానీకం తీవ్ర అసౌకర్యానికి గురియగుచున్నారు. ఏ విధమైన ప్రత్యామ్నాయ రహదారి కల్పించకుండా ఏకపక్షంగా 50-60 సంవత్సరాల నుండి వున్న రహదారులన్నీ మూసివేయడం సరియైన చర్య కాదు. కావున అనేక సంవత్సరాల నుండి జనరల్ పబ్లిక్ ఉపయోగిస్తున్న రహదారుల్ని వెంటనే గోడలు-బ్యారికేడ్లు తొలగించి రహదారి సౌకర్యం కల్పించవలసినదిగా రైల్వే శాఖ వారిని కోరుటకు నిర్ణయిస్తూ ప్రతిపాదించడమైనది.

**53/185**-ముత్యాలంపాడు నందలి ''గొట్టు ముక్కల సూర్యనారాయణ రాజు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల''కు సంబంధించిన స్కూలు భవనాలు, ఆట స్థలం చాలామటుకు జి.యస్.రాజు రోడ్డు వెడల్పు చేయునప్పుడు పోయినది. ప్రస్తుతం ఉన్న స్థలం – భవనాలు పాఠశాల నిర్వహణకు ఏ మాత్రం సరిపోవుట లేదు. షిప్టు సిస్టమ్‌లో పాఠశాల నిర్వహించుట వలన విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవుచున్నది. నాలుగు డివిజన్లకు సంబంధించి పేద విద్యార్థులకు ఏకైక ''ఉన్నత పాఠశాల'' ఇది. కావున ఈ పాఠశాల ప్రక్కన వున్న ''పశు సంవర్థక శాఖ'' కు సంబంధించిన భవనాలు – స్థలం ప్రస్తుతం ఏ విధమైన ఉపయోగం లేక నిరుపయోగంగా వున్నవి. వారికి మరో చోట ప్రత్యామ్నాయం చూపించి సదరు ''పశు సంవర్థక శాఖ''కు సంబంధించి భవనాలు –స్థలం నగరపాలక సంస్థ స్వాధీనపరచుకొని పాఠశాల విస్తరణకు చర్యలు చేపట్టుటకు జిల్లా కలెక్టరు గారిని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**54/186**-నగరపాలక సంస్థలో పనిచేయుచున్న పార్టు టైం కంటింజెంట్ వర్కర్స్ యొక్క వేతనములు రూ.400/-ల నుండి రూ.500/-లు మరియు రూ.750/-లుగా చెల్లిస్తున్నారు. వారు చాలీ చాలని జీతములతో కాలము గడుపుచున్నారు. పార్టు టైం కంటింజెంట్ వర్కర్స్‌నకు జి.ఓ.యం.యస్. నెం.199 ప్రకారము నెలకు జీతము రూ.1071/-లు చెల్లించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**55/187**-విజయవాడ నగరపాలక సంస్థలో 15 సం.ములు పైబడి పనిచేయుచున్న 206 మంది యన్.యం.ఆర్. ఉద్యోగస్తులందరికీ ''బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్'' వారిచే జారీ చేయబడిన ''కామన్ స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్'' ప్రకారము 2007-2008 సం.మునకు ''సవరించిన వేతనములు'' ది.01-06-2007 నుండి విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న యన్.యం.ఆర్. ఉద్యోగస్తులందరికీ అమలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**56/188**-విజయవాడ నగర పరిధిలో అడ్వర్‌టైజ్‌మెంట్ పన్ను వసూలు చేయుటకు ప్రైవేట్ సంస్థలకు గుత్తకిచ్చుటకు పిలిచిన టెండర్ నోట్‌ను తదితర అంశాలపై చర్చించి తగు నిర్ణయం గైకొనుటకు ప్రతిపాదించడమైనది.

**57/189**-అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం ఏరియాలలో మంచినీటి సరఫరా మెరుగుపర్చుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

**58/190**-నగరంలోని వివిధ రోడ్లు దెబ్బతినటం, భూగర్భ డ్రైనేజి, నీటి సరఫరా లైన్ల నిమిత్తం త్రవ్వడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వాటి మరమ్మత్తుకు, రోడ్ల అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**59/191**-బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (BRTS) విజయవాడ నగర పరిస్థితులకు అవసరమైనది కానందున, BRTS గ్రీన్ కారిడార్, ఇతర కారిడార్‌ల ఏర్పాటుపై కౌన్సిల్ గతంలో చేసిన తీర్మానాన్ని పునః సమీక్షించి రద్దుపర్చవలసిందిగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ విధానం, రోడ్ల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పద్ధతులను చేపట్టవలసిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

60/192-19వ డివిజన్‌లో ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయవలసి ఉన్నది :

1) బెల్లపు శోభనాద్రి గ్రంథాలయం ప్రక్కన స్తంభంనకు .. 1 లైటు.

2) మున్సిపల్ కాలనీ అంబేద్కర్ కొండ ప్రాంతంలో .. 3 లైట్లు,

3) నర్సింహనాయుడు వీధిలో ముత్యాలమ్మ గుడి వద్ద .. 1 లైటు,

4) బ్రహ్మానందరెడ్డి క్వారీలో 4, 5 వీధులలో 2 లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/193- 19వ డివిజన్ నిమ్మతోట సెంటర్ కొండ ప్రాంతంలో ఇజ్జాడ అప్పలనాయుడు వీధి తదితర ప్రాంతంలో సుమారు 150 కుటుంబాలకి మంచినీటి సప్లయి సక్రమంగా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొను చున్నారు. కావున 19వ డివిజన్ బూష్టర్ పంపుల నుండి మెయిన్ లైను ఏర్పాటుచేసి మంచినీటి సప్లయి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/194- 19వ డివిజన్‌లో వున్న భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ క్యాప్స్ లేకపోవడం వలన, డ్రైనేజీ పొంగి ప్రవహించడం మరియు తరచు ప్రమాదాలు జరుగుచున్నవి. కావున 19వ డివిజన్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ క్యాప్స్ మొత్తం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

63/195- కర్నాటి రామమోహన రావు నగరపాలక సంస్థ పాఠశాల నందు ఉన్న ఫర్నిచరు పాడైపోయినది. కావున వెంటనే రిపేర్లు చేసి, పాఠశాలకు సరిపోవు ఫర్నిచరు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

దీ.03-08-2007 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

64/196- JNNURM స్కీము క్రింద విజయవాడ నగరము నందు ముఖ్య రహదారి అనగా పోలీసు కంట్రోలు రూమ్ నుండి, గూడ్స్ షెడ్ రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, సి.కె.రెడ్డి రోడ్డు, సత్యనారాయణపురం నందు తొలగించిన రైల్వేలైను రోడ్డు, పడవల రేవు, రామవరప్పాడు రింగ్‌రోడ్డు, బెంజిసర్కిలు, యం.జి.రోడ్డు నుండి పోలీసు కంట్రోలు రూము వరకు గల రోడ్డును BRTS పథకము ద్వారా అభివృద్ధి చేయుటకు DPR తయారుచేసి కేంద్ర ప్రభుత్వం వారికి సమర్పించగా, కేంద్ర ప్రభుత్వం వారు ఈ పథకమును రూ.152.64 కోట్లకు ఆమోదించినారు. ఈ పథకమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జి.ఓ.యం.యస్. నెం. 564MA, Dt.09-05-2007న రూ.152.64 కోట్లకు పరిపాలనా ఆమోదం తెలిపినారు.

ఈ BRTS ప్రాజెక్టు కొత్త రకమైన అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానముతో కూడినది. దీనిని అమలు చేయుటకు రోడ్ల మౌలిక సదుపాయములు అభివృద్ధి చేయుటయే కాక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ పద్ధతుల ద్వారా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును నడుపవలెను. ఈ ప్రాజెక్టు పనులకు డిటైల్డ్ అంచనాలు తయారుచేసి టెండర్లను పిలిచి నిష్ణాతుల యొక్క పర్యవేక్షణలో అమలు చేయవలసియున్నది. ఈ ప్రాజెక్టు మీద సంపూర్ణమైన అవగాహన మరియు అనుభవము ఉన్న సాంకేతిక సిబ్బంది నగరపాలక సంస్థలో కొరతగా ఉన్నందున మరియు ప్రస్తుతము ఉన్న పని భారము వలన ఈ పనులను కన్సల్‌టెంట్ ద్వారా చేయవలసియున్నది. కావున ఈ ప్రాజెక్టును అమలు చేయుటకు ఈ కార్యాలయము నోటీసు నెం.EE4-EOI-BRTS-10164/2006, Dt.24-03-2007లో EOI పిలువగా RFP కొరకు 8 కన్సల్‌టెన్సీలు దరఖాస్తు చేసియున్నారు. అందుపై ది.15-06-2007న M/s.CES Consultancy Services, New Delhi వారు మాత్రమే బిడ్‌ను సమర్పించియున్నారు. ఈ EOI ద్వారా కన్సల్‌టెన్సీ వారు ఈ రోడ్లను సర్వే చేసి, డిజైనులు తయారుచేసి సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయవలసియున్నది. BRTS పథకమునకు కావలసిన బిడ్ డాక్యుమెంట్‌ను తయారు చేయవలసియున్నది. ఈ BRTS పథకము ద్వారా చేపట్టబోవు కాంట్రాక్టరును కూడా వారే సెలక్ట్ చేయవలసియున్నది. జరుగుచున్న పనిని కూడా తనిఖీచేసి తగిన సూచనలు ఇవ్వవలసియున్నది. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్లాన్, ఆపరేషన్ మరియు మెయిన్‌టనెన్స్ కూడా మానిటర్ చేయవలసియున్నది. ఈ కారిడార్ వెంబడి లాండ్ డెవలప్‌మెంట్ చేయుటకు తగిన ప్లానులు తయారుచేసి ఇవ్వవలసియున్నది. ఈ ప్రాజెక్టు అమలు విషయములపై కార్పోరేషన్ ఉద్యోగులకు తగిన శిక్షణ ఇవ్వవలసియున్నది మరియు ఈ విషయములపై పట్టణ ప్రజలకు తగిన అవగాహన కల్పించవలసియున్నది.

M/s.CES Consultancy Services, New Delhi వారు బిడ్ వ్యాల్యూ రూ.1,63,95,066/- (సర్వీసు టాక్స్ 12.36%తో కలిపి) కు వేసినారు. సంప్రదింపుల అనంతరం ఈ కన్సల్‌టెన్సీ వారు 5% తగ్గించుకొనుచు లేఖను సమర్పించినారు. సంప్రదింపుల అనంతరం వారియొక్క బిడ్ వాల్యూ రూ.1,55,75,313/- ( సర్వీసు టాక్స్ 12.36%తో కలిపి) అయినది. ఈ బిడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వారు ఆమోదం ఇవ్వవలసియున్నది. ఈ పథకము త్వరగా పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆమోదమునకు లోబడి M/s.CES Consultancy Serivces, New Delhi వారికి Letter of Acceptance ను ఈ కార్యాలయము లేఖ నెం.E9-34735/2007, Dt.04-07-2007లో ఇచ్చుట జరిగినది. ఈ విషయములన్నియూ రాష్ట్ర ప్రభుత్వం వారి

ఆమోదము కొరకు వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది. (Rc.E9-34735/2007)

65/197- కుమారి కె.శ్వేత, తండ్రి: కె.డి.కె. మోహనరావు, తలుపు నెం.39-17-18, లబ్బీపేట, విజయవాడ తాను ఇంటర్‌నేషనల్ కబడ్డీ ప్లేయర్‌ననియూ, తాను మొదటి ఆసియా గేమ్స్ నందు కబడ్డీ ఆట యందు గోల్డు మెడల్ పొందియున్నాననియూ మరియు అనేక ఇతర జాతీయ, అంతర్జాతీయ కబడ్డీ పోటీలలో పాల్గొని అనేక పతకములు గెలుచుకొనియున్నాననియూ, తనకు గానీ, తన తల్లితండ్రులకు గాని విజయవాడ నగరములో ఇండ్ల స్థలములు గానీ, ఇల్లు గానీ లేనందున తాను విజయవాడ నగరములో ఇండ్ల స్థలము ఇప్పించకోరుచూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి అర్జీ దాఖలు చేసుకొనియున్నాననియూ దానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు సానుకూలముగా స్పందించి తగు చర్య కొర్కై తన అర్జీని విజయవాడ నగరపాలక సంస్థ వారికి సి.ఎం.పి. నెం.2714/2006, ది.21-03-2006 ద్వారా అది నగరపాలక సంస్థకు అందినదనియూ కావున సదరు విషయమును పరిశీలించి లే-అవుట్ ఓపెన్ స్పేస్‌లో కానీ, నగరపాలక సంస్థకు చెందిన ఏదైన ఖాళీ స్థలములో గాని ఇదివరలో కుమారి కోనేరు హంపి, చెస్ ప్లేయర్‌కు ఇచ్చినట్లుగా తనకు కుడా ఇంటి స్థలము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి పేషీ లేఖ నెం.2714/2006, ది.21-03-2006న జిల్లా కలెక్టర్ గారికి ఈ విషయములో చర్య తీసుకొనుటకు వారి యొక్క సూచన మరియు జిల్లా కలెక్టర్, కృష్ణజిల్లా వారి లేఖ నెం. ఆర్.సి.నెం.హెచ్.3-257/2006-3, ది.17-04-2006న మునిసిపల్ కమీషనర్ గారికి అర్జీదారునకు మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలో స్థలమును కేటాయించుటకు తగు చర్యలు తీసుకొనుట కొరకు కోరియున్నారు.

అందుపై విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలో మునిసిపల్/గవర్నమెంట్‌కు సంబంధించిన సుమారు 500 చ.గ.లు స్థలము కొరకు టౌన్ సర్వేయర్ ద్వారా పరిశీలన చేయగా కార్పోరేషన్ పరిధిలో అనువైన మునిసిపల్ / గవర్నమెంట్ స్థలము లేనందున పాయకాపురం, ప్రకాష్ నగర్ లే-అవుట్ ఎల్.పి. నెం.59/84 యందు అనుమంతిన లే-అవుట్ ప్లాను ప్రకారం ఫైర్ స్టేషన్ నిర్మాణము కొరకు నిర్దేశించబడిన స్థలమును గుర్తించడమైనది. మరియు సదరు స్థలములో కట్టవలసిన ఫైర్ స్టేషన్‌ను మరొచోట నిర్మించియున్నందున మరియు ప్రస్తుతము ఈ స్థలము ఖాళీగా యున్నందున సదరు లే-అవుట్ ఎల్.పి. నెం.59/84లో ఫైర్ స్టేషన్ కొరకు నిర్దేశించిన స్థలములో 500 చ.గ.ములు కుమారి కెస్వేత, అంతర్జాతీయ కబడ్డీ ప్లేయర్‌కు స్పోర్ట్సు కోటాలో ఇంటి స్థలము కేటాయించుటకుగాను ప్రభుత్వము వారిని కోరు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి2-27621/2006).

66/198- శ్రీ ఎ.రమణారావు (అర్జున మరియు ద్రోణాచార్య అవార్డు గ్రహీత) ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్, విజయవాడ వారు ది: 23-7-07 గల వారి లేఖలో 'Volleyball Federation of India' వారు అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవాడ నందు నైపుణ్యము కలిగిన యువ క్రీడాకారులను తయారు చేయుటకుగాను శిక్షణా శిబిరమును నెలకొల్పుటకు అంగీకారము తెల్పినారనియు అందుకుగాను చెన్నుపాటి రామ కోటయ్య ఇండోర్ స్టేడియం, పటమట వద్ద గల ఖాళీ స్థలము కేటాయించవలసినదిగా అందుకు సంబంధించిన 'Project Report' త్వరలో సమర్పించగలమని తెలిపియున్నారు.

దీన్పై పట్టణ ప్రణాళికా విభాగం వారి ఆఫీసు నోటు నందు శ్రీ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియమునకు దక్షిణం వైపు సుమారు 4000 చ.గ. ఖాళీ స్థలం కలదనియు, అందు ప్రస్తుతము రైతు బజారు వారి యొక్క షెడ్డులు రిపేరు చేయబడుచున్నందున సబ్-కలెక్టరు వారి కోరికపై ఈ ఖాళీ స్థలములో రైతు బజారు నడుపబడుచున్నదనియు, రైతు బజారు పున:నిర్మాణము పూర్తి ఆగుటకు యింకనూ సుమారు ఒక మాసము సమయము పట్టుననియు, దరిమిలా రైతు బజారు వారు ఈ స్థలమును ఖాళీ చేసిన పిదప 'Volleyball Federation' వారికి శిక్షణా శిబిరము తాత్కాలికముగా నెలకొల్పుటకు కేటాయించవచ్చునని తెల్పియున్నారు. కావున ఈ విషయమై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది (జి2-40416/07) .

67/199- విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధీనములో యున్న కృష్ణలంకలోని కృష్ణా నదీ తీరములో పద్మావతి ఘాట్ ప్రక్కన గల హిందూ శ్మశాన వాటిక (స్వర్గపురి) ను దత్తత చేసుకొని అన్ని విధములైన సౌకర్యములతో అభివృద్ధిపరచుటకు తమకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుచూ గౌరవ సెక్రటరీ, ది కృష్ణా ఇండస్ట్రియల్ అండ్ ఆగ్రికల్చరల్ ఎగ్జిబిషన్ సొసైటీ, విజయవాడ వారు ఈ ఆఫీసునకు అభ్యర్థన దాఖలు చేసినారు.

తదుపరి పై సొసైటీ వారు చేసిన విన్నపమును పరిగణించి మరియు స్వర్గపురి యందు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమములను చూసి వారికి కృష్ణా నదీ తీరములో పద్మావతి ఘాట్ ప్రక్కన గల హిందూ శ్మశాన వాటిక (స్వర్గపురి) ను ఈ క్రింద తెలిపిన నిబంధనలతో అభివృద్ధిపరచుటకు ఈ ఆఫీసు వారు కౌన్సిల్ మరియు ప్రభుత్వము వారి అనుమతికి లోబడి ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. జి2-22128/2004-2 ది.09-05-2007 నందు అనుమతి మంజూరు చేసియున్నారు.

1) కృష్ణా ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఎగ్జిబిషన్ సొసైటీ, విజయవాడ వారు సదరు బరియల్ గ్రౌండ్‌ను ఆధునిక సదుపాయములతో మరియు చక్కని గార్డెనింగ్‌తో అభివృద్ధి చేయవలయును.
2) సొసైటీ వారు సదరు బరియల్ గ్రౌండ్‌ను సరిపడు పచ్చదనాలతో మరియు అవసరమైన సదుపాయములు అనగా స్నానాల గదులు, బట్టలు మార్చుకొను గదులు, వెయిటింగ్ హాలు మరియు సంతాపము తెలుపు వేదిక, వస్తువులు పెట్టుకొను ఆరలు మొదలయిన వాటితో అభివృద్ధి చేయు ప్రణాళికను నగరపాలక సంస్థ పరిశీలన మరియు ఆమోదము కొరకు సమర్పించవలయును.
3) సొసైటీ వారు సదరు బరియల్ గ్రౌండ్‌ను భాగముగా గానీ, మొత్తముగా గానీ వేరే వ్యక్తులకు అప్పగించరాదు. మరియు వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగించరాదు.
4) సొసైటీ వారు సదరు బరియల్ గ్రౌండ్‌ను సక్రమముగా నిర్వహించవలయును. మరియు సదరు కమిటీలో నగరపాలక సంస్థ కమీషనర్ గారు, గౌ. మేయరు గారు సభ్యులుగా ఉండవలయును.
5) బరియల్ గ్రౌండ్ అభివృద్ధికి యిచ్చిన అనుమతి సదరు స్థలముపై ఆస్థి హక్కు కాదు.
6) నగరపాలక సంస్థకు పూర్తి యాజమాన్యపు హక్కులు ఉండును మరియు అవసరమైన యెడల ఎటువంటి కారణము లేకుండా అనుమతి రద్దుపరచబడును.

7) నగరపాలక సంస్థ అనుమతి లేకుండా ఎటువంటి ఛార్జీలు ప్రజల నుండి వసూలు చేయరాదు.

పై నిబంధనలకు లోబడి అభివృద్ధికి అనుమతిస్తూ ఆఫీసు వారు తీసుకొనిన చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కార్పొరేషన్ వారిని కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-22128/2004)

68/200- జి.ఓ.నెం.94, తేది.01-07-2003 నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ మాసం నుండి అమలులో వచ్చు విధముగా స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్ నిర్ణయించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అందుపై బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్సు వారు ది.07-07-2007న సమావేశమై 2007-08 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్సు వారు ప్రొసీడింగ్స్ నెం.ENC/IW/P & M/EE3/DEE10/AE/13305/2007, తేది.13-07-2007 నందు 2007-08 సంవత్సరమునకు సంబంధించిన రేట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయములకు విడుదల చేసినారు.

2007-08 సంవత్సరము కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిల్ వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ నందు అమలు పరచుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ6-25295/2002)

69/201- కేంద్ర ప్రభుత్వం వారి జవహర్ లాల్ నెహ్రూ అర్బన్ రెన్యూవల్ మిషన్(JNNURM) పథకము ద్వారా ఆర్థిక సహకారము పొందుటకుగాను విజయవాడ సిటీ డెవలప్‌మెంట్ ప్లాన్(CDP) ను రూ.**7,300** కోట్లకు తయారు చేయడమైనది. ఈ సిటీ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను కౌన్సిల్ రిజల్యూషన్ నెం.**951**, తేది: **8-3-2006**లో ఆమోదించుట జరిగినది. కేంద్ర ప్రభుత్వము వారు ఈ సిటీ డెవలప్‌మెంట్ ప్లాన్‌ని ఆమోదించినారు. మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములతో MOA పై సంతకము చేయుట జరిగినది.

JNNURM గైడ్ లైన్స్ ప్రకారం మంచినీటి సరఫరా, సీవరేజి, స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, BRTS పథకములకు మరియు BSUP పథకం క్రింద స్లమ్ ఏరియాలు అభివృద్ధి చేయుటకు మరియు బుడమేరు, కృష్ణా నది వరద బాధితులకు **15,000** వసతి గృహములు నిర్మించుటకు DPRలు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ద్వారా కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించడమైనది. కేంద్రప్రభుత్వము వారు Annexure లో సూచించిన DPRలు ఆమోదము తెలిపియున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు పరిపాలనామోదం తెలిపియున్నారు. ఈ పథకముల క్రింద చేపట్టబడిన పనుల పురోగతిని, ఖర్చును మరియు అమలుపరచిన రిఫార్మ్ అజెండాను సమాచారం నిమిత్తం కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. **(ఆర్.సి.నెం.జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం.-10196).**

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన **1955** హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-**88(జె)** ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీ కోరాడ రామ్మోహనరావు, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

70/202- విజయవాడ నగరపాలక సంస్థ 24వ డివిజన్ కృష్ణలంక ప్రాంతము నందు మంచినీటి సప్లయ్ సక్రమంగా లేకపోవడం వలన స్థానిక నిరుపేద ప్రజలు, వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవించే ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున 24వ డివిజన్ ప్రజల మంచినీటి సమస్య పరిష్కారం కొరకు మంచినీటి రిజర్వాయరు నిర్మాణమును కృష్ణలంక ఎలక్ట్రికల్ క్రిమిటోరియం ప్రక్క జిమ్ బిల్డింగ్ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలములో చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

71/203- 24వ డివిజన్ నందు నగరములోని రజక వృత్తిదారుల సౌకర్యార్థం గత సంవత్సరాల క్రితం దోబిఖానా నిర్మాణంచేసి, సదుపాయాలు కల్పిస్తూ దాని నిమిత్తం కొంత భూ భాగం కేటాయించినారు. అప్పటి నుండి రజక వృత్తిదారులు ఆ స్థలం వృత్తికి అవసరమైన పద్ధతిలో ఉపయోగించుకొనుచున్నారు. ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం ప్రకారం రజక వృత్తిదారుల సౌలభ్యం కొరకు ప్రత్యేకంగా కేటాయించిన దోబిఖానా స్థలంలో రజక వృత్తిదారులకు సంబంధంలేని ఏ ఇతర కట్టడాలు నిర్మాణం చేపట్టకుండా దోబిఖానా స్థలం పరిరక్షించి రజక వృత్తిదారుల సౌకర్యార్థం ఆ స్థలం వినియోగించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ నూకల నాగేశ్వరరావు, 39వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

72/204- 39వ డివిజన్‌లో గల కె.బి.యన్. షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ఖాళీ స్థలములో రేకుల షేడ్‌ను 2005లో డ్వాక్వా గ్రూపు మహిళా బజార్ నిమిత్తం ఏర్పాటు చేసినారు. ఇప్పటి వరకూ ఎవరికీ ఎలాట్ చేసియుండలేదు. కనుక వాటిని 39వ డివిజన్ నందు గల పేద డ్వాక్వా గ్రూపు వారికి ఈ షాపులు ఎలాట్‌మెంట్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు మరియు
శ్రీ డి. దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

73/205- స్థానిక బ్రమరాంభపురములోని దోభీఘాట్ ప్రాంతములో వాటర్ రిజర్వాయర్ నిర్మాణం చేయాలని తలపెట్టిన అధికారుల ప్రయత్నాలను విరమించుకోవాలని, రిజర్వాయర్‌ను ప్రక్కనే వున్న ఖాళీ స్థలంలో నిర్మాణం చేయాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాము
.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

74/206- 24వ డివిజన్‌లోని గత 5 దశాబ్దాలుగా రజక వృత్తిదారుల కేంద్రమైన ధోభీఘాట్‌లో మంచినీటి రిజర్వాయరు నిర్మాణము చేపట్టుట వలన వందలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోవలసివస్తుంది, కావున ఆ స్థలములో రిజర్వాయరు ప్రతిపాదనను ఉపసంహరించుకొని, ప్రత్యామ్నాయ స్థలములో రిజర్వాయర్‌ని నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

75/207- 56వ డివిజన్ వాంబే కాలనీ నందు ఆర్.సి.హెచ్. ఆరోగ్య కేంద్రము నందు గత రెండు నెలలుగా డాక్టరు లేనందున వెంటనే డాక్టరును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

76/208- విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ మరియు హైస్కూల్సు నందు వున్నటువంటి టీచర్లను అన్ని స్కూల్సు యందు పిల్లల యొక్క హాజరు ప్రకారము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ

ది.03-08-2007 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సభ్యుల హాజరు

1. శ్రీమతి మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీమతి అన్నే ప్రసన్న,
డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
16. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
17. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
18. శ్రీమతి కాజా సరోజ
19. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
20. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
21. శ్రీ అడపా శేషగిరి
22. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
23. శ్రీ కోరాడ రామ్మోహన రావు
24. శ్రీ బుద్దా జగన్నాథం
25. శ్రీ యలకల చలపతి రావు
26. శ్రీ ఖాదర్
27. శ్రీ పత్తి నాగేశ్వర రావు
28. శ్రీ తాజ్‌నోత్ దాసు
29. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
30. శ్రీ షేక్ కరిముల్లా
31. శ్రీమతి సుఖమంచి శైలజ
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయి సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీరావు
36. శ్రీ నూకల నాగేశ్వర రావు
37. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
38. శ్రీ కునుకు రాజశేఖర్
39. శ్రీమతి వీరమాచినేని లలిత
40. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
41. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
42. శ్రీ సామంతపూడి నరసరాజు
43. శ్రీ మీసాల రాజేశ్వర రావు
44. శ్రీ దోనేపూడి శంకర్
45. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
46. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
47. శ్రీ ఎరుబోతు రమణారావు
48. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
49. శ్రీ గోగుల రమణారావు
50. శ్రీ చిగురుపాటి బాబూరావు
51. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
52. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
53. శ్రీమతి మురిపాల సత్యవతి
54. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

55. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

56. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు

1. సంతాప తీర్మానము : భారతదేశ మాజీ ప్రధానమంత్రి, సోషలిస్టు యోధుడు, యంగ్‌టర్క్, శ్రీ చంద్రశేఖర్ గారు ది.08-07-2007న స్వర్గస్థులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్‌వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది

2. <u>సంతాప తీర్మానము</u> : మాజీ కార్పోరేటర్ మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, పాతబస్తీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్లార్ మరుపిళ్ల చిట్టి కాంగ్రెస్ కార్యాలయమునకు ప్రధాన కార్యదర్శిగా పని చేసిన శ్రీ మహదేవు రామారావు గారు ది.05-07-2007న స్వర్గస్థులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

3. <u>సంతాప తీర్మానము</u> : ఖమ్మం జిల్లా ముదిగొండ పట్టణంలో పోలీసు కాల్పులలో మరణించిన కీర్తిశేషులు శ్రీ గోపయ్య, వీరన్న, గోపులు, పెద లక్ష్మి, కుటుంబరావు, బాబూరావు మరియు బాలస్వామి మొదలగువార్ల యొక్క మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

* * *

1/133 ధృవపరచడమైనది

2/134 ప్రశ్నలు - జవాబులు

3/135 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

4/136 రికార్డు చేయడమైనది

5/137 హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కమీషనర్ గారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

6/138 & 7/139 వివిధ డివిజనులలోని ప్రజల ఆర్థిక స్థితి దృష్టినందుంచుకొని ఇంటి పన్ను రూ.400/-లు వున్న వారికి అండర్ గ్రౌండ్ డ్రైనేజి చార్జీలు రూ.1500/-లు వసూలు చేయవలసినదిగాను ఇంటి పన్ను రూ.400/-లు వుండి తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక మరుగు దొడ్డి వున్న వారికి మాత్రమే రోడ్డు కటింగ్ ఛార్జిలు మినహాయించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

8/140 వాయిదా వేయడమైనది.

9/141 పాతబస్తీ ప్రాంతము అభివృద్ధి చెందాలనే ముఖ్య ఉద్దేశంతో సదరు ప్రాంగణములో ఇంజనీరింగ్ కాలేజి నిర్మాణమునకు ఆమోదం తెలుపుతూ నిబంధనలు ప్రకారం ప్లానులు పొందిన తరువాత భవన నిర్మాణములు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

10/142 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

11/143 ది: 03-08-2007 వరకు వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోనికి తీసుకొని విద్యా కమిటీ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది

12/144 విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది

13/145 సమాచారమును రికార్డు చేయుచూ మిగతా వాటిని వీలైనంత తొందరగా రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తీర్మానించడమైనది.

14/146 రికార్డు చేస్తూ అమలు జరుపుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది

15/147 ప్రతిపాదన ఆమోదించడమైనది

16/148 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది
17/149 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

18/150 ప్రతిపాదన ఆమోదించడమైనది
19/151 ప్రతిపాదన ఆమోదించడమైనది
20/152 ప్రతిపాదన ఆమోదించడమైనది.
21/153 ప్రతిపాదన ఆమోదించడమైనది.
22/154 ప్రతిపాదన ఆమోదించడమైనది.

23/155 ప్రతిపాదన ఆమోదించుచూ అన్ని కార్పోరేషన్ పాఠశాలల యందు అమలు పరచుటకు తీర్మానించడమైనది.

24/156 ప్రతిపాదన ఆమోదించడమైనది
25/157 ప్రతిపాదన ఆమోదించడమైనది.
26/158 ప్రతిపాదన ఆమోదించడమైనది.

27/159 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్ల ద్వారా నిర్మించబడిన ఆధునిక కబేళా, శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్, బయోమెథనైజేషన్ ప్లాంటు, ఎక్సెల్ ప్లాంట్ల నిర్వహణ సాధ్యా అసాధ్యాల పరిశీలన, ఈ ప్రాజెక్టులలో జరుగుచున్న అవకతవకలపై విచారణ, ట్రాన్స్‌కో వారితో కూడా కుదుర్చుకొన్న ఒప్పందము మరియు మిగిలిన మరియే యితర విషయాలు కమిటీ దృష్టికి వచ్చిన వాటన్నింటిపైనా సవివరమైన నివేదికలను సమర్పించుటకును, అందుకు అవసరమైన టెక్నికల్ పర్సన్‌ను కూడా కో-ఆప్టెడ్ చేసుకొనుటకు కమిటీ వారికి ఆధికారమిస్తూ శ్రీ శిష్టా రామలింగమూర్తి అధ్యక్షులుగా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతోనూ అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేయుచూ తీర్మానించడమైనది

28/160 ప్రతిపాదన ఆమోదించడమైనది.
29/161 ప్రతిపాదన ఆమోదించడమైనది.

**30/162** కాంప్లెక్స్ అంశము ఆంధ్రప్రదేశ్ హై కోర్టు నందు కార్పొరేషన్‌కు వ్యతిరేకముగా వున్నచో అప్పీలు చేయవలసినదిగాను మరియు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**31/163** బుడమేరు కరకట్టపైన, కృష్ణా నది కరకట్టపైన ఇళ్ళు తొలగింపునకు ఎన్యుమరేషన్ చర్యలు చేపట్టరాదని అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.**04-08-2007** శనివారము ఉదయం గం.**10.30**ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

***

**దిి.04-08-2007** ఉదయం గం.**10.30**ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు :

**1.** శ్రీ ముసునూరి సుబ్బారావు, **2.** శ్రీమతి కోనేరు రమాదేవి, **3.** శ్రీ మాగంటి వెంకట నరసింహరావు, **4.** శ్రీ యలకల చలపతి రావు, **5.** శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు, **6.** శ్రీమతి కోళ్ళ సుధారాణి, **7.** శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్,

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u> : ఐదుగురు కో-ఆప్టెడ్ సభ్యులూ హాజరు కాలేదు.

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> : నలుగురు సభ్యులు హాజరు కాలేదు.

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు

**32/164** నగరములోని మురికివాడలలో నివశించుచున్న ప్రజల ఆరోగ్య సంరక్షణకు, అంటు వ్యాధుల నివారణకు తగిన సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడ మైనది.

33/165 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్ల ద్వారా నిర్మించబడిన ఆధునిక కబేళా, శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్, బయోమెథనైజేషన్ ప్లాంటు, ఎక్సెల్ ప్లాంట్ల నిర్వహణ సాధ్యా అసాధ్యాల పరిశీలన ఈ ప్రాజెక్టులలో జరుగుచున్నఅవకతవకలపై విచారణ, ట్రాన్స్‌కో వారితో కూడా కుదుర్చుకొన్న ఒప్పందము మరియు మిగిలిన మరి ఏ యితర విషయాలు కమిటీ దృష్టికి వచ్చిన వాటన్నింటిపైనా సవివరమైన నివేదికలను సమర్పించుటకును, అందుకు అవసరమైన టెక్నికల్ పర్సన్‌ను కూడా కో-ఆప్ట్ చేసుకొనుటకు కమిటీ వారికి ఆధికారమిస్తూ శ్రీ శిష్టా రామలింగమూర్తి అధ్యక్షులుగా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతోనూ అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేయుచూ తీర్మానించడమైనది

34/166 ప్రతిపాదన ఆమోదించడమైనది.
35/167 ప్రతిపాదన ఆమోదించడమైనది.
36/168 ప్రతిపాదన ఆమోదించడమైనది
37/169 ప్రతిపాదన ఆమోదించడమైనది.

**38/170** నగరపాలక సంస్థ పరిధిలోని కార్పొరేషన్ స్థలాలు గుర్తించి తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**39/171** అంచనాలు తయారుచేసి పూర్తి సమాచారముతో కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**40/172** విజయవాడ నగరము నందు నివాస గృహాలకు నీటి మీటర్లు బిగించరాదని కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

41/173 ప్రతిపాదన ఆమోదించడమైనది.

42/174 ప్రతిపాదన ఆమోదించడమైనది.

43/175 ప్రతిపాదన ఆమోదించుచూ ప్రజలకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

44/176 తిరస్కరించడమైనది

45/177 ప్రతిపాదన ఆమోదించడమైనది

**46/178** రాజీవ్ అభ్యుదయ యోజన పథకమునకు ఏ విధమైనటువంటి సబ్సిడీ లేనందున ఈ పథకమునకు వచ్చు దరఖాస్తుదారులకు యస్.జె.యస్.ఆర్.వై. పథకము ద్వారా వచ్చు సబ్సిడీని మంజూరు చేయుటకు ఆమోదిస్తూ తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.**06-08-2007** సోమవారము మధ్యాహ్నం గం.**2.30**ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

***

ది.**06-08-2007** మధ్యాహ్నం గం.**2.30**ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు :

**1.** శ్రీ వెంకట సత్యన్నారాయణ, **2.** శ్రీమతి తాడి శకుంతల, **3.** శ్రీమతి కోనేరు రమాదేవి,
**4.** శ్రీ పొట్లూరి శివసాయి ప్రసాద్, **5.** శ్రీ బొడ్డు అప్పలనాయుడు, **6.** శ్రీ మాగంటి వెంకట నరసింహరావు,
**7.** శ్రీ యలకల చలపతి రావు, **8.** శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు, **9.** శ్రీమతి కోళ్ళ సుధారాణి,
**10.** శ్రీ షేక్ కరిముల్లా, **11.** శ్రీమతి సుఖమంచి శైలజ, **12.** శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి,

కో-ఆప్టెడ్ సభ్యులు : శ్రీ సంపర రామ మోహన రావు, శ్రీ కోరాడ విజయకుమార్, శ్రీమతి చలపాటి లలితాదేవి మరియు శ్రీమతి కడియం చారమ్మ.

ఎక్స్-అఫిషియో సభ్యులు : శ్రీ లగడపాటి రాజగోపాల్, యం.పి., శ్రీ వంగవీటి రాధాకృష్ణ, ఎం.ఎల్.ఏ., మరియు శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ), ఎం.ఎల్.ఏ., హాజరుకాలేదు.

***

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు

47/179 ప్రతిపాదన ఆమోదించుతూ తదుపరి చర్యలు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

48/180, 51/183 & 55/187 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్ జూన్ మాసం నుండి అమలులోకి వచ్చే విధంగా ది.13-7-2007న ప్రొసీడింగ్స్‌ను మన కార్పోరేషన్‌కు పంపడం జరిగినదనియూ, ఇప్పుడు జరుగుచున్న అజెండాలో సదరు అంశము చేర్చబడినదనియూ, సదరు అంశము రికార్డు చేసిన తరువాత, నిబంధనలు ప్రకారం వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

49/181 ప్రతిపాదన ఆమోదించడమైనది
50/182 ప్రతిపాదన ఆమోదించడమైనది
52/184 ప్రతిపాదన ఆమోదించడమైనది
53/185 ప్రతిపాదన ఆమోదించడమైనది

54/186 నింబంధనలు ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

**56/188** నిబంధనలు, రేట్లు తయారుచేసి స్థాయీ సంఘము ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

57/189 & 58/190 వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది

59/191 నగరాభివృద్ధి, నగర విస్తరణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మాస్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ను అభివృద్ధి పరచుటకు BRTS సిస్టమ్‌ను నగరములో అమలుపరచుటకు ఆమోదం తెలియచేయడం జరిగినది. అయితే JNNURM స్కీమ్ ద్వారా నగరములో అమలు జరుపుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అనగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి, మంచినీటి సరఫరా, BSUP, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి పథకములకు ప్రాధాన్యతా క్రమములో చేపట్టాలనే ఈ కౌన్సిల్ ఉద్దేశ్యము. కావున 2007-2008 మరియు 2008-2009 వరకు పైన ఉదహరించిన మౌలిక సదుపాయములు ముందుగా నగరమంతటా అమలు జరుపుటకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చుటకు నిర్ణయిస్తూ ఆ తదుపరి మాత్రమే BRTS పథకం నగరంలో అమలు పరచుటకు నిర్ణయిస్తూ అప్పటి వరకు ఈ అంశముపై ఏ విధమైన చర్యలు చేపట్టరాదని తీర్మానించడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(యం.) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

60/192 ప్రతిపాదన ఆమోదించడమైనది

61/193 ప్రతిపాదన ఆమోదించడమైనది

62/194 ప్రతిపాదన ఆమోదించడమైనది

63/195 ప్రతిపాదన ఆమోదించడమైనది

64/196 నగరాభివృద్ధి, నగర విస్తరణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మాస్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ను అభివృద్ధి పరచుటకు BRTS సిస్టమ్‌ను నగరములో అమలుపరచుటకు ఆమోదం తెలియచేయడం జరిగినది. అయితే JNNURM స్కీమ్ ద్వారా నగరములో అమలు జరుపుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అనగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి, మంచినీటి సరఫరా, BSUP, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి పథకములకు ప్రాధాన్యతా క్రమములో చేపట్టాలనే ఈ కౌన్సిల్ ఉద్దేశ్యము. కావున 2007-2008 మరియు 2008-2009 వరకు పైన ఉదహరించిన మౌలిక సదుపాయములు ముందుగా నగరమంతటా అమలు జరుపుటకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చుటకు నిర్ణయిస్తూ ఆ తదుపరి మాత్రమే BRTS పథకం నగరంలో అమలు పరచుటకు నిర్ణయిస్తూ అప్పటి వరకు ఈ అంశముపై ఏ విధమైన చర్యలు చేపట్టరాదని తీర్మానించడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(యం.) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

65/197 వాయిదా వేయడమైనది

66/198 పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది

67/199 ఆఫీసు ప్రతిపాదన నందు 4 అంశములో కమీషనరు మరియు మేయరు గార్లతోపాటుగా స్థానిక వార్డు కార్పోరేటర్‌ను సభ్యునిగా సూచించుచూ ర్యాటిఫై చేయడమైనది

68/200 రికార్డు చేస్తూ వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

69/201 రిఫార్మ్స్ ఎజెండా నందు పొందుపరచిన "ప్రాపర్టీ టాక్సు" రివిజన్‌కు సంబంధించిన అంశం మరియు శానిటేషన్ ఖర్చు R.W.A.s ద్వారా వసూలు చేయాలనే అంశములను తొలగిస్తూ, రికార్డు చేయడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(యం.) సభ్యులు తమ నిరసనను తెలియజేసినారు.

| | |
|---|---|
| 70/202 & 73/205 | రిజర్వాయర్ నిర్మాణం కోసం అధికారులు చూపిన స్థలం మరియు జిమ్ స్థలం గతంలో స్మశాన వాటికలు అనియూ మంచినీటి ట్యాంకు నందు క్రిమిటోరియం నందలి దుమ్మూ, ధూళిపడుటకు అవకాశం కలదనియూ, కావున ఎ.పి.ఎస్.ఆర్.యం. స్కూలు, కృష్ణలంక నందలి ఇప్పటి రిజర్వాయర్ ప్రక్కనే గల నిరుపయోగమైన స్థలంలో మరొక రిజర్వాయర్ నిర్మాణం చేసి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 71/203 & 74/206 | ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం ప్రకారం రజక వృత్తిదారులకు చేయూత నివ్వాలనే ఉద్దేశ్యంతో సదరు ప్రాంతంలో దోభి ఖానా నిర్మించడం జరిగినది. సదరు ప్రాంతంలో ఏ విధమైన కట్టడములు కట్టరాదని తీర్మానించడమైనది. |
| 72/204 | ఆఫీసు వారి రిమార్కులుతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది |
| 75/207 & 76/208 | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |

సభాధ్యక్షుల వారు సభను రాత్రి గం..7.30ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.